# ఊగు ఊగు గంగెద్దా ...

ఊగు ఊగు గంగెద్దా

ఉగ్గు పాలే గంగెద్దా

నోలి ఊగే గంగెద్దా

నోలెడు పాలే గంగెద్దా

తాళి ఊగే గంగెద్దా

తవ్వెడు పాలే గంగెద్దా

మారీ ఊగే గంగెద్దా

మానెడు పాలే గంగెద్దా

ఆగీ ఊగే గంగెద్దా

అడ్డెడు పాలే గంగెద్దా

కూర్చో కూర్చో గంగెద్దా

కడిపెడు పాలే గంగెద్దా

ఆడీ పాడే గంగెద్దా

అర్ధశేరు పాలే గంగెద్దా



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com